వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 52 గురువారం | 17 ఆగస్టు 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

# మద్యం దరఖాస్తులకు రేపే చివరి తేదీ


8లో

ఎక్సైజ్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య

మౌళిక వసతులు కల్పించాలంటూ ఆదేశం

# దాస్యంకు సన్ స్ట్రోక్!

**పశ్చిమలో పోటీకి సై అంటున్న అభినవ్**

**ఉత్కంఠరేపుతున్న ప్రణయ్ కుమారుడి కదలికలు**

**బీజేపీ టిక్కెట్ కోసం యత్నాలు?**

**జాతీయ నాయకత్వంతో మంతనాలు**

**కలిసి రానున్న తండ్రి మంచితనం**

**పశ్చిమలో రాజకీయ వే'డీ'**



వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పొలిటికల్ వార్ మొదలైంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌కు సన్ స్ట్రోక్ తగలనుంది. రాజకీయ ఇంటి పోరు ఆయనకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. బీఆర్ఎస్ యువనాయకుడు, కార్పొరేటర్, మాజీ మంత్రి దివంగత నేత దాస్యం ప్రణయ్ భాస్కర్ తనయుడు అభినవ్ భాస్కర్ ఈ సారి అసెంబ్లీ బరిలో నిలిచేందుకు ముమ్మర కసరత్తు చేస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలో పాగా వేసేందుకు ఆయన పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కాగా, అభినవ్ ప్రతి కదలికపై ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్ నిఘా పెట్టినట్లు సమాచారం. అభినవ్ ఎక్కడికెళ్తున్నారు. ఎవరెవరినీ కలుస్తున్నారు. ఆర్థిక, అంగ బలంపై ఆరా తీస్తున్నారు. తన వేగుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నారు. అయితే, బాబాయ్ తనపై ఏదో కుట్ర చేస్తున్నారని పసిగట్టిన అభినవ్ ఎవరికి చిక్కకుండా గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. ఆయన కదలికలు అంతుచిక్కకపోవడంతో వినయ్ టెన్షన్ లో ఉన్నట్టు తెలుస్తోంది. - వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..



## నాకు కాకుంటే నా బిడ్డకు టికెట్ వస్తది..

నాకు కాకుంటే నా బిడ్డకు టికెట్ వస్తదని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రకటించారు. ఇప్పటికే ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఓసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనుభవం తనకుందన్నారు. ఈ సారి కూడా డోర్నకల్ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. -వరంగల్ వాయిస్, డోర్నకల్

## వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలి

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

బల్దియా ఎలక్ట్రిక్ ఇంజనీర్లు, ఈఈఎస్ ఎల్ అధికారులు, ఎలక్ట్రిక్ హెల్పర్లతో సమీక్ష


2లో..


8లో..

## అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

బీజేపీ నేతల డిమాండ్

ఖిలా వరంగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

# దాస్యంకు 'సన్' స్ట్రోక్!



**పశ్చిమలో పోటీకి సై అంటున్న అభినవ్**
**ఉత్కంఠరేపుతున్న ప్రణయ్ కుమారుడి కదలికలు**
**బీజేపీ టిక్కెట్ కోసం యత్నాలు?**
**జాతీయ నాయకత్వంతో మంతనాలు**
**కలిసి రానున్న తండ్రి మంచితనం**
**పశ్చిమలో రాజకీయ వేఢీ'**

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** గ్రేటర్ వరంగల్ 60వ డివిజన్ కార్పొటర్, బీఆర్ఎస్ యువనాయకుడు, మాజీ మంత్రి దివంగత నేత ప్రణయ్ భాస్కర్ తనయుడు అభినవ్ భాస్కర్ రాజకీయ కదలికలు ఉత్కంఠ రేపుతున్నాయి. ప్రధానంగా బీఆర్ఎస్ లో కలకలం సృష్టిస్తున్నాయి. అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా ప్రణయ్ భాస్కర్ కు గుర్తింపు ఉంది. కులమత రాజకీయాలకు అతీతంగా అన్నివర్గాల్లోనూ మంచి స్థానం సంపాదించారు. ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న అభినవ్ వరంగల్ మున్సిపల్ ఎన్నికల్లో 60వ డివిజన్ నుంచి కార్పొరేటర్ గా పోటీ చేసి గెలుపొందారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ తండ్రి అడుగుజాడల్లో పయనిస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి అవుతున్నారు. అయితే, ఎమ్మెల్యే కావాలన్న ఆకాంక్ష అభినవ్ లో బలంగా నాటుకుపోవడం.. నాన్న రాజకీయ వారసత్వాన్ని నిలబెట్టేందుకు అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇప్పటికే ప్రణయ్ భాస్కర్ తరం నాయకులతో నిరంతరం అభినవ్ భాస్కర్ మాట్లాడుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తే.. వారందరూ సహకరిస్తారన్న నమ్మకంతో ఆయన ఉన్నారు. మరోవైపు నేటితరంతోనూ ఆయన సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఎలాగైనా ఈ సారి అసెంబ్లీ టిక్కెట్ సాధించి విజయాన్ని తన తల్లికి కానుకగా ఇవ్వాలన్న పట్టుదలతో అభినవ్ ఉన్నారు.

## అమ్మ కల సాకారం చేయాలని..

తెలుగు దేశం పార్టీ నుంచి ప్రణయ్ భాస్కర్ రాజకీయ ప్రస్తానం మొదలైంది. 1989లో జరిగిన ఎన్నికల్లో తొలిసారిగా అసెంబ్లీ బరిలోకి దిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీవీ రంగారావు చేతిలో ఓడిపోయారు. 1994లో జరిగిన ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి పోటీచేసి విజయం సాధించారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో క్రీడలు, యువజన సేవలు, యువజన సంక్షేమం, ఎన్సీసీ, స్వయం ఉపాధి శాఖల మంత్రిగా పనిచేశారు. 6 జూలై 1999లో ప్రణయ్ భాస్కర్ తన 42వ ఏట మరణించారు. మాజీ మంత్రి దివంగత ప్రణయ్ భాస్కర్ రాజకీయ వారసత్వాన్ని నిలబెట్టుకోవాలని, ఎమ్మెల్యేగా చూడాలన్న అమ్మ సబితాభాస్కర్ కలను సాకారం చేయాలన్న సంకల్పంతో అభినవ్ ముందుకెళ్తున్నారు. ఇందులో భాగంగా ఆయన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి టిక్కెట్ సాధ్యం కాదు కాబట్టి అవసరమైతే పార్టీ మారేందుకు కూడా సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. బీజేపీలో చేరి ఆ పార్టీ నుంచి పోటీ చేసేలా పావులు కదుపుతున్నారు. ఇప్పటికే అభినవ్ బీజేపీ అగ్రనేత అమిత్ షాను కలిసినట్లు సమాచారం. ఒకవేళ ఆ పార్టీ నుంచి టిక్కెట్ రాకుంటే ఇతర పార్టీల నుంచి పోటీ చేసేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. చివరకు స్వతంత్ర అభ్యర్థిగానైనా బరిలో నిలిచేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం.

## టిక్కెట్ సాధించి పోటీకి సై..

బీజేపీలో చేరి వరంగల్ పశ్చిమ నుంచి పోటీ చేసే దిశగా అభినవ్ భాస్కర్ అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే పలువురు నేతలతోపాటు బీజేపీ అగ్రనేత అమిత్ షాను కూడా కలిసి సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. కొంతకాలంగా స్థానిక, రాష్ట్ర నాయకత్వంతో సంబంధం లేకుండా ఢిల్లీలో జాతీయ నాయకత్వంతోనే అభినవ్ భాస్కర్ టచ్ లో ఉంటూ టిక్కెట్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, అభినవ్ ను పార్టీలోకి తీసుకునే అవకాశమే లేదని స్థానిక బీజేపీ నేతలు తెలిపారు.

## వినయ్ ప్రస్తానం..

మాజీ మంత్రి తన సోదరుడు ప్రణయ్ భాస్కర్ మరణానంతరం రాజకీయ రంగ ప్రవేశం చేసిన వినయ్ భాస్కర్ 1999, 2004 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో అపజయం పాలయ్యారు. అనంతరం 2005లో టీఆర్ఎస్ పార్టీలో చేరి వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 2005లో జరిగిన గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీలో కార్పొరేటర్ గా విజయం సాదించారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీచేసి తొలిసారిగా ఎంఎల్ఏగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా 2010లో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశాడు. 2010 జరిగిన ఉప ఎన్నికల్లో తిరిగి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందాడు. 2014, 2018 లలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా పశ్చిమ వరంగల్ శాసనసభ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. దాస్యం వినయ్ భాస్కర్ బీఆర్ఎస్ తరఫున నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి పశ్చిమ నియోజకవర్గంలో తిరుగులేని నేతగా ఎదిగారు.

## వినయ్ కి 'అభినవ్' టెన్షన్..

అయితే, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు వరసలో నిలిపానని, మళ్లీ విజయం వరిస్తుందని వినయ్ భావిస్తున్నారు. కానీ, తన సోదరుడి కుమారుడు అభినవ్ మాత్రం బాబాయ్ పై పోటీ చేసి గెలుపు జెండా ఎగురవేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. తన భర్త పలకుబడి, పేరుతో మరిది వినయ్ భాస్కర్ గెలిచారని, ఎమ్మెల్యే పదవి తన భర్త పెట్టిన భిక్ష అని దివంగత మంత్రి ప్రణయ్ భాస్కర్ సతీమణి సబితా భాస్కర్ పేర్కొంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఏదో ఒక పార్టీ నుంచి వినయ్ పై తన కుమారుడు అభినవ్ ను పోటీ చేయించి గెలిపించాలని ఆమె గట్టి పట్టుతో ఉన్నారు. ఏ పార్టీ నుంచి టిక్కెట్ రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగానైనా బరిలో నిలపాలని వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారు. మొత్తం మీద ఈ పరిణామాలు ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ కు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇన్నాళ్లు అంతర్గతంగా ఉన్న ఇంటిపోరు రచ్చకెక్కడంతో ఆయన తల పట్టుకున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే తన అన్న కుమారుడు ఎక్కడెక్కడ తిరిగినా, తిరిగి తన గూటికే చేరుతాడని వినయ్ భాస్కర్ బలంగా విశ్వసిస్తున్నారు.

# వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలి

**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా**

**బల్దియా ఎలక్ట్రిక్ ఇంజనీర్లు, ఈఈఎస్ ఎల్ అధికారులు, ఎలక్ట్రిక్ హెల్పర్లతో సమీక్ష**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగర పరిధిలో వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ ల నిర్వహణ సక్రమంగా జరగాలని జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. గురువారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో బల్దియా ఎలక్ట్రిక్ ఇంజనీర్లు, ఈఈఎస్ ఎల్ అధికారులు, ఎలక్ట్రిక్ హెల్పర్లతో వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ నిర్వహణపై సమీక్షించి సమర్ధవంతంగా చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహా నగర పరిధిలో 84,899 వీధి దీపాలు ఈఈఎస్ ఎల్ చే నిర్వహించడం జరుగుతున్నారు. కాలనీలు ముఖ్యంగా విలీన గ్రామాల్లో ప్రతి వీధి దీపం వెలిగేలా చూడాల్సిన బాధ్యత ఈఈఎస్ ఎల్ పై ఉందన్నారు. వెంటనే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గ్రేటర్ పరిధిలోని అన్ని విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఈఈఎస్ ఎల్ అధికారులకు సూచించారు. వీధి దీపాలకు సంబంధించిన సమస్యలు ఉంటే 1800 180 3580 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేసిన 48 గంటల్లో ఈఈఎస్ ఎల్ వారిచే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆన్ అండ్ ఆఫ్ టైమర్లు, సర్వర్ డౌన్, సీసీఎంఎస్ బాక్స్ లలో సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ మరమ్మత్తులు చేయాలని, మ్యాన్ పవర్ పెంచి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు త్వరితంగా పరిష్కరించాలని, వాటి నిర్వహణ సక్రమంగా జరిగేలా బల్దియా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. బల్దియా విద్యుత్ హెల్పర్లకు అవసరమగు విద్యుత్ సామగ్రి కేబుల్, టేప్ లు అందించాలని సూచించారు. ఈ సమీక్షలో బల్దియా ఈఈ సంజయ్ కుమార్, ఈఈ ఎస్ ఎల్ జిల్లా అధికారి రమేష్, ఏఈలు సంతోష్, సరిత, నరేష్, ఈఈ ఎస్ ఎల్ ప్రతినిధులు బాలాజీ, సుధీర్, రాజేష్, వెంకటేష్, ఎలక్ట్రిక్ హెల్పర్లు పాల్గొన్నారు.

# గుగులోతు దస్మికి ఘన నివాళులు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రాష్ట్ర గిరిజన స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ మాతృమూర్తి గుగులోతు దస్మి సంవత్సరీకం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై ఘనంగా నివాళు లు అర్పించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, హరిప్రియ, జడ్పీ చైర్మన్ లు బిందు, బడే నాగజ్యోతి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, జిల్లాకలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్, డిఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వరబాబు, మదన్ లాల్, కురవి జడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి భారాస జిల్లానాయకులు గుగులోత్ శ్రీరాంనాయక్, ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు ఈ సందర్భంగా దస్మి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

# రానున్నది మోడీ రాజ్యమే : బీజేపీ ఇంచార్జి సునీల్ రెడ్డి



**వరంగల్ వాయిస్, కాటారం :** కాటారం మండల కేంద్రంలో బీజేపీ నాలుగు మండలాల స్థాయి కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి హాజరయ్యారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాలుగు మండలాల అధ్యక్షులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో కమిటీలు పూర్తిస్థాయిలో వేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ మల్క మోహన్ రావు, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండలాధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, పిల్ల మరి సంపత్, సిరిపురం శ్రీమన్నారాయణ, కోయల్కర్ నిరంజన్. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్, నాలుగు మండలాల ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు నాయకులు పోసాల రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిని విమర్శించే స్థాయి మొలుగూరికి లేదు

**వరంగల్ వాయిస్, నడికూడ :** వరికోల్ అభివృద్ధి ప్రధాత, ఆపద్బాంధవుడు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని విమర్శించే స్థాయి మొలుగూరి భిక్షపతి లేదని వరికోల్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వరికోల్ గ్రామంలో గ్రామ పాలకవర్గం, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు భారీ ఎత్తున నడికుడ వైస్ ఎంపీపీ చంద కుమారస్వామి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి వరికోల్ ఆపద్బాంధవుడు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి భిక్షపతి విమర్శించడాని ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరికోల్ ఎంత అభివృద్ధి చెందిందో మొలుగూరికి తెలవట్లేదని, కళ్ళు కనపడకుంటే కేసీఆర్ దగ్గర కంటి పరీక్షలు చేసుకొని వరికోలు గ్రామం వైపు



చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బత్తుల సుమలత, వార్డు సభ్యులు ఆరే అనిత, వేల్పుల సరోజన, పోచల భవాని సుదర్శన్, గ్యారంపల్లి రాధాబాయి, బిఆర్ఎస్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రామంచ రాజేందర్, యూత్ నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు గుంటోజు రాకేష్



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండల వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రేగొండ మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు గుంటోజు రాకేష్ స్థానిక తహసీల్దారుకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆదేశాల మేరకు మండలంలో కమిటీ 5రోజుల పాటు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని చేసిన సైకిల్ యాత్రలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు , పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని అదేవిధంగా గురుకులాలకు సొంత హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులందరికి సకాలంలో బస్సు సౌకర్యం కల్పించాలని, కాలేజ్ హాస్టల్స్‌కు సంబంధించి స్వంత భవనాలు ఏర్పాటుచేయాలని తదితర డిమాండ్లతో ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వెన్నెల రాజు, మండల నాయకులు పాండవుల హరీష్, బొడ్డు శ్రావణ్, తడక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల అంతర్గత కలహాలే చల్లాకు వరం



**వరంగల్ వాయిస్, పరకాల :** ప్రతిపక్ష పార్టీల అంతర్గత కలహాలే బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కలిసి రాబోతున్నాయా అనేది పరకాల నియోజకవర్గ ప్రజలు ఆలోచిస్తున్నారు. పరకాల నియోజకవర్గంలోని ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అంతర్గత కలహాలతో నేనంటే నేను ఎమ్మెల్యే అభ్యర్థులమని చాటింపు వేసుకోవడంతో రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి పక్క గెలుపు ఖాయం అనేది కనపడుతుందని స్థానికులు అనుకుంటున్నారు. కాంగ్రెస్ లో సర్పంచులు కూడా పోటీకి సిద్ధం అంటున్నారు. బీజేపీలో ఉన్న సర్పంచులు, ఇంతకుముందు టికెట్ ఆశించి భంగపడ్డవారు, టికెట్ పొంది గెలుపొందని వారు కూడా ఈసారి టికెట్ మాకే రావాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా రాబోయే ఎన్నికలలో ప్రతిపక్షాల అంతర్గత కలహాలే చల్లా ధర్మారెడ్డిని గెలిపిస్తాయనేది పరకాల నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# ఎమ్మార్పీఎస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వక్కల కుమార్ మాదిగ



**వరంగల్ వాయిస్, కాజీపేట :** మాదిగ రాజకీయ పోరాట సమితి ఉమ్మడి జిల్లాల సమావేశం కాజీపేట విద్యానగర్ అంబేద్కర్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు బీఎన్ రమేష్ కుమార్ మాదిగ, వక్కల కుమార్ మాదిగను రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాలు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ పార్లమెంట్ సమావేశంలో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఎన్నికైన వక్కల కుమార్ మాదిగ మాట్లాడుతూ జాతి కోసం నిరంతరం కృషి చేస్తానని, జాతీయ ప్రధాన కార్యదర్శి పిల్లి కృష్ణాఫర్ మాదిగకు, జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** నియోజకవర్గంలో 70గ్రామాల్లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు చేశామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రతి సెంటర్ కు 50మంది చొప్పున మొత్తం 3500 మందికి సొంత గ్రామంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. 18 నుంచి 40 సంవత్సరాల వయసు ఉండి "లేబర్ కార్డు" కలిగిన అక్కా చెల్లెలు అందరూ ఈ శిక్షణకు అర్హులేనని, సెట్ విన్, నాక్ ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా మహిళలకు ఉచిత శిక్షణ అందించనున్నారు. మరో రెండు రోజుల్లో అర్హులైన మహిళలను గుర్తించాలని సంబంధిత ఏపీఎంలకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సూచించారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఉచిత కుట్టు మిషన్ తో పాటు స్కిల్స్ ఉన్న వారికి వరంగల్ లోని టెక్స్ టైల్ పార్క్ లో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని 70 గ్రామాల్లో నూతనంగా మంజూరైన ఉచిత కుట్టు మిషన్ల శిక్షణా కేంద్రాల ఏర్పాటు, వాటి పనితీరు, అభ్యర్థుల ఎంపిక లాంటి పలు అంశాలపై గురువారం ఆరు మండలాల ఐకేపీ సంస్థ ఏపీఎంలతో సమీక్షా సమావేశాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేటలో బీపీఎల్ కింద ఉన్న అక్కాచెల్లెళ్ల జీవనోపాధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా సహకరించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కోరగా వారు పెద్ద మనసుతో నియోజకవర్గంలోని 70 గ్రామాలలో కుట్టు మిషన్ కేంద్రాలను మంజూరు చేశారని తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఉచిత కుట్టు మిషన్ తో పాటు స్కిల్స్ ఉన్న వారికి వరంగల్ గీసుకొండ మండలంలోని టెక్స్ టైల్ పార్క్ లో ఉన్న ఎంఎన్ సీ కంపెనీలలో ఉపాధి అవకాశాలు అందించాలనే ఉద్దేశంతో ఇంత పెద్ద ప్రాజెక్టును మన నర్సంపేట నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందని అన్నారు. లేబర్ యాక్ట్ కు అనుగుణంగా కంపెనీలలో ఉపాధి పొందిన మహిళలందరికీ వారి ఊరు నుంచి పని చేసే స్థలం వరకు రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేసి నెలకు రూ.12 నుంచి 15వేల వరకు జీతాన్ని ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం మొత్తం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గ ఆరు మండలాల ఏపీఎంలు, బీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు, దుగ్గొండి మండల క్లస్టర్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ మహా ధర్నా



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ గీసుగొండ 15, 16, 17 డివిజన్ల ఆధ్వర్యంలో గురువారం మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పరకాల నియోజకవర్గ ఇంచార్జి కాంటెస్టెడ్ డా.పెసరు విజయ చందర్ హాజరయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో డబుల్ బెడ్ రూమ్, నిరుద్యోగ భృతి, రేషన్ కార్డు, దళిత బంధు, దళితులకు 3 ఎకరాల భూమి, ఉద్యోగ నోటిఫికేషన్లు కాకుండా వైన్స్ కు నోటిఫికేషన్లు వేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకుండా యువతను తాగుబోతులుగా మారుస్తున్నారని మండిపడ్డారు. ధరణి దరిద్రం వల్ల రైతుల పడే కష్టాలు, ఉచితంగా ఎరువులు ఇస్తానని రైతులను మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో అప్పుల కుప్పగా మర్చారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజల కన్నీళ్లు తీర్చి బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ మండల అధ్యక్షుడు జాన్ విక్రమ్, ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్, మరిపుడి శ్రీనివాస్, అసెంబ్లీకన్వీనర్ ముల్క ప్రసాద్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కత్తి హేమాలత, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరకట్ల ప్రవీణ్, మండల ఇంచార్జి మాలుగురి శ్రీనివాస్, రోశయ్య, భిక్షపతి, వెంకట్ వెంకన్న, కత్తి రమేష్, కందికొండ ప్రదీప్, కేదారి, కోతి శివరాజ్, రాజేందర్ చాపర్తి కుమార్, 15వ డివిజన్ అధ్యక్షుడు బిల్ల రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అడెపు రమేష్, గానిపక స్వామి, రాధారపు, మల్లికార్జున్, 16వ డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకేతాల, శ్రీనివాస్, రావుల్లపల్లి వేణు, బూత్ అధ్యక్షుడు పోలేబోయిన భరత్, రాజేష్, గణేష్, 17వ డివిజన్ అధ్యక్షుడు ఇదిగాని నవీన్ కుమార్, వరంగల్ మాజీ బీజేవైఎం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కైరక రవికుమార్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సాయిండ్ల, సాయిలు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, మహేందర్, బుచ్చిబాబు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట

## మంత్రి సత్యవతి రాథోడ్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు) రాష్ట్ర గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ పంపిణీ చేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లాలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 93మంది లబ్దిదారులకు రూ.62లక్షల 44వేల 500 విలువ గల చెక్కులను మంత్రి అందజేశారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని మంత్రి అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా జిల్లా వ్యాప్తంగా వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్దిదారులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తికి తీవ్రగాయాలు

**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పట్టణ కేంద్రంలో కరెంటు లైన్ మెన్, జూనియర్ లైన్ మెన్ నిర్వాకం వల్ల జిల్లా యాకయ్య అనే ప్రైవేటు వ్యక్తికి కరెంట్ షాక్ కొట్టి తీవ్ర గాయాలయ్యాయి. ఎల్ సీ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించడంతో తనకు షాక్ కొట్టి తీవ్ర గాయాలయ్యాయని బాధితుడు ఆరోపించాడు. సిబ్బంది ఉన్నప్పటికీ ప్రైవేటు వ్యక్తుల చేత కరెంటు మరమ్మతే పనులు నిర్వహించడం వలన తరచూ ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, కరెంటు సిబ్బంది చేత పనులు నిర్వహించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, బాధితుడు యాకయ్యకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి

## బీజేపీ నాయకుల ధర్నా



**వరంగల్ వాయిస్, కాజీపేట :** మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు దళిత బంధు, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, కళ్యాణలక్ష్మి గృహలక్ష్మి, బీసీలకు బీసీ బంధు, ఎస్టీల బంధు, మైనార్టీ బంధు అందరికీ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ధర్నా చేసిన బీజేపీ నాయకులను కాజీపేట సీఐ అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింగ్ గౌడ్, ఉపాధ్యక్షుడు కందగట్ల సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి చాంద్ పాషా, 62వ డివిజన్ అధ్యక్షుడు ఉపాధ్యాయ భవన్ దాస్, 27వ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, అధ్యక్షులు కరుణాకర్ రాజ్, కుమార్, శివాజీ, గణేష్, రాయగిరి, శ్రీనివాస్, సుంచు విజయ్, సుంచు ప్రశాంత్, కాగిత రాజకుమార్, మామిడాల నరేందర్, సంతోష్, కరుణాకర్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నగరానికి పట్టిన దరిద్రాన్ని కాషాయంతో కడిగేస్తాం

## బీజేపీ అధికార ప్రతినిధి రాకేశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దాస్యం వినయ్ భాస్కర్ హనుమకొండకు పట్టిన దరిద్రమని, ఈ సారి పశ్చిమలో గెలిచి కాషాయంతో కడిగేస్తామని బీజేపీ అధికార ప్రతినిధి రాకేశ్ రెడ్డి అన్నారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు 100 శాతం అమలు చేయాలని, దళిత బంధులో కమిషన్ తీసుకున్న రాబంధులను అరెస్ట్ చేసి చీటింగ్ కేసు పెట్టాలన్నారు. దళితులకు దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, లక్ష ఉద్యోగాలతో పాటు, నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హనుమమకొండలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పల్లెబాటలో ప్రజల నుంచి వినతులు తీసుకున్నాం, అవన్నీ కేసీఆర్ కు పంపితే ఫామ్ హౌస్ నిండిపోతది. కేసీఆర్ 2015లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని వరంగల్ కు వచ్చినప్పుడు చెప్పారు. ఇప్పటి వరకు పేదల సొంతింటి కళ నెరవేరలేదని విమర్శించారు. కట్టి సిద్ధంగా ఉన్న వాటిని కూడా ఇవ్వడానికి మనసు రావడం లేదని మండిపడ్డారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆయన అనుచరులు పూర్తిగా కమిషన్ కింగ్ లుగా మారిపోయి పేద ప్రజలకు డబుల్ బెడ్ రూంల ఇళ్ల ఆశ చూపి కమిషన్లు గుంజారని ఆరోపించారు. నాలుగు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన దాస్యం వినయ్ భాస్కర్ కనీసం నాలుగు ఇండ్లు కూడా పంపిణీ చెయ్యకుండా ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ప్రజల్లో తిరగాలని చూస్తున్నాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. మీకు నిజంగా దమ్ముంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి బాలసముద్రంలో కట్టి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలన్నారు. ఇల్లు లేకపోవడం వల్ల కిరాయి ఇళ్లలో ఉండే సుమారు 40వేల మంది ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ సీనియర్ నాయకులు, రావుల కిషన్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం లు మాట్లాడుతూ 9ఏళ్లు గడుస్తున్నా హనుమకొండలో ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదన్నారు. దళిత బంధులో ఎమ్మెల్యేలు లంచాలు తీసుకుంటున్నారని స్వయంగా సీఎం కేసీఆర్ అంటున్నారని ఇక దళిత బంధుకు అర్థం ఏముందని, కేవలం ఎమ్మెల్యేలను బతికించడానికి దళితులను దగా చేసి దోచుకోవడానికే అని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతితో పాటు, లక్ష ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమర్ నాథ్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, ఓం ప్రకాష్, సంతోష్, సారంగపాణి, బైరి శ్రావణ్, జన్ను మధు, బాపు, ఎల్లారెడ్డి, అనిల్, రాజేష్, లక్ష్మణ్ శివరాం, నితిన్‌లు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సాయిబాబా మందిరంలో గురువారం దర్శన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 106 మంది భక్తులకు ప్రాథమిక కంటి పరీక్షలు చేసి వైద్య నిపుణులు వారు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో మందిర ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, రాగం సదానందం, వెయ్యి గండ్ల రమేష్ లతో పాటు ఆసుపత్రి సిబ్బంది ప్రవీణ్, వాజీద్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

### కొనసాగుతున్న నిరాహార దీక్షలు



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి:** రెండో ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ గేటు వద్ద రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. ఈనెల 16న ప్రారంభమైన దీక్షలు గురువారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల నుంచి రెండో ఏఎన్ఎంలు రిలే నిరహర దీక్షలో పాల్గొన్నారు. వారికి మద్దతుగా తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పాల్గొని ఏఎన్ఎంలకు సంఘీభావం తెలిపారు. రెండవ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయడం సమంజసమని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ చేపట్టిన కార్యక్రమాలు కోవిడ్ సమయంలో అమూల్యమైనవని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖను పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు.

## సంక్షేమ పథకాల పేరుతో కేసీఆర్ మోసం



**వరంగల్ వాయిస్, రేగొండ :** సంక్షేమ పథకాల పేరిట ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని రేగొండ బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి మండిపడ్డారు. రేగొండ మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు రేగొండ మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల పైన అవలంబిస్తున్న విధానాలపైన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రెవెన్యూ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం రెవెన్యూ కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా దాసరి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేసి నిరుద్యోగ భృతి పేరా ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను మోసం చేశారని, డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి నమ్మించి నట్టేట ముంచాడని, భారీ వర్షాల వలన చెరువులు తెగి ఇళ్లు కూలిపోయి నిరాశ్రయులైన ప్రజలను పరామర్శించడానికి కూడా రాలేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు రూ.25 వేలు వెంటనే అందించాలని, కౌలు రైతులకు రైతు బీమా అందించాలని, ఫసల్ బీమాను రాష్ట్రంలో అమలు చేయాలని కొత్త రేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని, రెండు లక్షలు రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి ప్రసాద్ రావు, పోలుసాని తిరుపతిరావు, సుదాటి వేణు రావు, వెతుకుపల్లి బుచ్చిరెడ్డి గన్ రెడ్డి, లింగారెడ్డి అయిలి దేవేందర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, జిల్లా నాయకుడు గుండెకారి గణేష్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు కురాకుల మల్లయ్య, కౌడగాని రాకేష్, నరహరి. చావటి సంతోష్ , దాసరి అనిల్, ఎస్సీ మోర్చా నాయకులు చంద్రమౌళి, చల్ల విక్రమ్, వాకిటి ముత్యం, బండి సంపత్, బీజేవైఎం మండల నాయకుడు మాచర్ల వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు పాదయాత్రలో సీఎన్అర్



**వరంగల్ వాయిస్, కాటారం:** గడప గడపకు పాదయాత్ర కార్యక్రమంలో 16వ రోజు కాటారం మండలం గుండ్రాత్ పల్లి గ్రామ పంచాయితీ పరిధి మల్లారం, గంగాపురి గ్రామాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రతీ గడపగడపకు వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకొని, మరొక్క సారి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని గ్రామ ప్రజలందరికీ వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని దేశంలోనే సంక్షేమ పథకాలలో, అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపారన్నారు. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం రెండు సమతుల్యంగా జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు గృహలక్ష్మి, గ్రామ గ్రామాల్లో సీసీ రోడ్డులు, డ్రైనేజీ కాలువలు, రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ లాంటి వందలాది సంక్షేమ పథకాలను అందిస్తున్న కేసీఆర్ ను ముచ్చట మూడో సారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునే బాధ్యత మన మంథని ప్రజలందరితో పాటు తెలంగాణ ప్రజలందరికి ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి కోరారు. గడపగడపకు పాదయాత్రలో భాగంగా పలు కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. కాటారం మండలానికి చెందని ప్రముఖ వ్యాపారవేత్త గుండా శ్రీశైలం ఇటీవల మరణించగా గురువారం వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమాల్లో స్థానిక సర్పంచ్, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, బీఅర్ఎస్ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 5కే రన్‌ను విజయవంతం చేయాలి

### తొర్రూరు డీఎస్పీ సత్యనారాయణ



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ఈ నెల 19న మరిపెడ లో జరిగే 5కే రన్ విజయవంతం చేయాలని తొర్రూరు డీఎస్పీ సత్యనారాయణ పిలుపునిచ్చారు. 18ఏళ్లు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడంపై సంబంధిత అధికారులతో గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తొర్రూరు డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకునేలా స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేసేందుకు యువతతో పట్టణంలో ఎంపీడీవో కార్యాలయం నుంచి కార్గిల్ సెంటర్ మీదుగా సూర్యాపేట రోడ్డు దంతాలపల్లి రోడ్డు జంక్షన్ ల వరకు భారీ ఎత్తున 5కే రన్ చేపడుతున్నామని తెలిపారు. ఈ 5కే రన్ ర్యాలీలో పోస్టర్లు, ప్లకార్డులు, ఫ్లెక్సీలు, కరపత్రాలు, నినాదాలతో పట్టణం మారుమోగేలా ఓటు హక్కుపై అవగాహనకు విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఓటు హక్కుకు అర్హత పొందిన 18 ఏళ్లు నిండిన యువకులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. లయన్స్ స్వచ్ఛంద సంస్థలు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. అదేవిధంగా జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విరివిగా పాల్గొని పట్టణం మారు మ్రోగేలా నినాదాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సైదులు, సీఐ రాజు, ఎంపీడీఓ ధన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఎస్సై దూలం పవన్ కుమార్, జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రామన్నపేటలోని డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకొని వృద్ధులు, బీద మహిళలకు ఐదుగురికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ మాట్లాడుతూ అవసరం ఉన్నవారికి, బీదలకు, అట్టడుగు వర్గాల అవసరాన్ని మనం గ్రహించి ఇవ్వడం వారికి ఉపయోగకరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు శ్రీనాథ్, విజయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు గద్దరన్న సంస్కరణ సభ




**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** ప్రజా యుద్ధనౌక గద్దరన్న సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ తెలిపింది. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్లో రేపు ఉదయం 10గంటలకు సియాసత్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ సంస్మరణతో పాటు ప్రజాయుద్ధనౌక గద్దరన్న సభ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## నాగుర్లకు పరకాల ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** బీఆర్ఎస్ పార్టీలో 2001 నుంచి పనిచేస్తున్నటువంటి ఉద్యమకారుడు నాగుర్ల వెంకటేశ్వర్లుకు పరకాల ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండల ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పదవి ఇస్తానని ఇవ్వలేదని, మొన్న మేయర్ కూడా ఇస్తానని చివరి వరకు ఇవ్వలేదని అన్నారు. పార్టీని నమ్ముకొని పార్టీ జెండాలు మోసిన వారిని పార్టీ పక్కన పెట్టి, కండువాలు మార్చుకొని ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. చట్టసభల్లో నాగుర్ల వెంకన్నకు ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లాలలో ఉన్నటు నాగూర్ల అనుచరులకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరకాల నియోజకవర్గ ప్రజలు నాగుర్ల వెంకటేశ్వర్లు వెంట ఉన్నారని, నాగుర్లకు టికెట్ వస్తే ప్రజలందరూ భారీ మెజార్టీతో గెలిపించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల బీఆర్ఎస్ నాయకులు, నాగూర్ల యువసేన, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌లో టాయిలెట్స్ నిర్మించాలి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మేజర్ గ్రామపంచాయతీ కంబాలపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో గత రెండు సంవత్సరాల నుంచి అసంపూర్తిగా ఉన్న టాయిలెట్స్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్ యూ ఆధ్వర్యంలో హైస్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి పీడీఎస్ యూ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనగిరి మధు మాట్లాడుతూ గత గత రెండున్నర సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్నటాయిలెట్స్ నిర్మాణాన్ని గ్రామ సర్పంచ్, కాంట్రాక్టర్ కుమ్మక్కై డబ్బులు దండుకొని వదిలేశారని ఆరోపించారు. తక్షణమే టాయిలెట్స్ నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోనకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుగులోతు విజయ్, నిమ్మల నేస్మా, మండల నాయకులు బాలకృష్ణ, ప్రవళిక, చింటూ, శిరీష, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి రాణించినప్పుడే గురువుకు ఆనందం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)ఆవరణలో సర్పంచ్ శ్రీపతిబాపు సౌజన్యంతో 2022-2023 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభావంతులైన విద్యార్థుల అభినందన సన్మాన కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత తెలుగు పండితుడు సోమ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. విద్యార్థులను అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించి, నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పదిలో అత్యుత్తమ పది గ్రేడ్ పాయింట్లు సాధించిన తెలుగు మాస్టారు దారం రాజబాపును కృతజ్ఞత పూర్వకంగా ఘనంగా సన్మానించారు. 9.7 గ్రేడ్ పాయింట్లు సాధించిన శివ కృష్ణ పాఠశాల టాపర్ గా ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మండల స్థాయి టాపర్ గా నిలిచారని, బాసర ఐఐటీలో సీటు సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొల్లం సతీష్ తెలిపారు. అన్ని దానాల్లో కెల్లా విద్యాదానం గొప్పదని, పాఠశాల అభివృద్ధికీ సర్పంచ్ శ్రీపతిబాపు తనదైన శైలిలో ప్రతిభావంతుల విద్యార్థులకు తనకు తోచిన ప్రోత్సాహం అందించడానికి ముందువరుసలో ఉంటారని అన్నారు. బాసర ఐఐటీ లో ఐదు మండలాల స్థాయి లో ఒకే విద్యార్థికి సీటు రావడం, మహాదేవపూర్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థి శివకృష్ణ కు రావడం గ్రామానికే గర్వకారణమని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొల్లం సతీష్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, పాఠశాల విద్యార్థులుపాల్గొన్నారు.

## మోరంచపల్లి వరద బాధితులకు విరాళం



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** మోరంచపల్లి వరద బాధితులకు తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం, నాల్గొ తరగతి ఉద్యోగుల (జిల్లా పరిషత్ ఉద్యోగుల) నుంచి సేకరించిన విరాళాలు రూ.55,200 భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కు చెక్కు రూపేణ అందచేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ఎల్.విజయలక్ష్మి, డిప్యూటీ సీఈఓ ఏం.రఘువరన్, పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బి.విజయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.రవీందర్, స్టేట్ కౌన్సిలర్ సయ్యద్ ఇర్ఫాన్ హుస్సైన్, జాయింట్ సెక్రెటరీ జంగా దేవేందర్, మహిళా కోఆర్డినేటర్ వి.రిషిత, కె.స్వప్న, బి.కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సంక్షేమ ఫలాలతో ప్రజల్లో ఆనందం

### ఎమ్మెల్యే రెడ్యానాయక్



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గెలుపు ఖాయమైందని ఉద్ఘాటించారు. 'గ్రామాలకు ఎమ్మెల్యే''కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఉయ్యాలవాడ, గుర్రాలగుంట తండా, టేకుల తండా, సత్య తండా, చాంప్ల తండా గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు సీసీ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ సర్పంచుల, అధికారులు, ప్రజా ప్రతినిధులు, బొబ్బాల ఉపేందర్ యూత్ సభ్యులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు నిస్వార్థమైన సేవలందిస్తు, ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నామని చెప్పారు. దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, మైనారిటీ బంధును అర్హులందకీ అందిస్తామని, గృహలక్ష్మి లబ్ధిదారులను మరో వెయ్యి మందికి ఇవ్వాలని సీఎం కేసీఆర్‌ను కోరినట్లు చెప్పారు. రాష్ట్రం రాబంధుల చేతుల్లోకి, మతవాదుల హస్తాల్లోకి వెళ్లకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నా రు. రానున్న వంద రోజుల్లో పార్టీ యంత్రాంగం కీలకంగా వ్యవహరించాలని, అప్రమత్తంగా లేకపోతే ఆగమైపోతామని సూచించారు. కేసీఆర్ మూడోసారి సీఎం అవుతున్నారని, ఇందులో ఏమాత్రం అనుమానం లేదని స్పష్టం చేశారు. రూ.200 కోట్లతో నియోజకరవ్గ అభివృద్ధి ఫలాలు తీసుకోచ్చామని మరో రూ.18కోట్ల నిధులు కావాలని సీఎంకు విన్నవించనున్నట్లు వివరించారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో ముందున్నదని, రాష్ట్రంలో ఓటు అడిగే హక్కు మనకే ఉందని స్పష్టం చేశారు. యుద్ధానికి తయారైన సైనికుల్లా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వ పథకాలపై ఇంటింటా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు అసత్యప్రచారం చేస్తున్నాయని, వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలు నాయక్, జడ్పీటీసీ కమల రామనాథం, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నున్న రమణ, మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, సర్పంచులు నున్న జయలక్ష్మి జగన్, ఎంపీటీసీ నున్న మల్లిఖార్జున్, రామరావు, పాండు నాయక్, బానోత్ జానకీ వెంకట్రాం, నాగేశ్వర రావు, రాంచంద్రు నాయక్, చిక్క సత్యనారాయణ, సత్తి రెడ్డి, రాయల వెంకటేశ్వర్లు, వాంగుడోత్ వీరన్న, కోటిలింగం, హైమవతి, నాగమణి పాల్గొన్నారు.

# మాయల ఫకీరు సీఎం కేసీఆర్

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి



**వరంగల్ వాయిస్, పరకాల :** మాయల ఫకీర్ కేసీఆర్ అని, మాటల గారడి చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆదేశాల మేరకు పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో గురువారం పరకాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలని చెప్పి ఆ సంక్షేమ పథకాలను తన కుటుంబానికి ఇస్తున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది. నీళ్లు, నిధులు, నియమకాలు అనే సంకల్పంతో ఏర్పాటు చేసుకొని ఎందరో ఉద్యమకారులు తెలంగాణ కోసం ప్రాణాలు త్యాగాలు చేస్తే కుర్చిపై కూర్చున్న కేసీఆర్ నీళ్లు, నిధులు, నియామకాలు తన కుటుంబానికి కేటాయిస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. . కొత్తగూడెం ప్రభారి దేవుని మేఘనాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో నాలుగు కోట్ల ఇల్లు కట్టించిందని పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో 20లక్షల ఇల్లు కట్టించిందని తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో ఎందుకు ఇల్లు కట్టించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షుడు పుట్ట రవీందర్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, 22 కౌన్సిలర్ కొ లనుపాక భద్రయ్య, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, ఉపాధ్యక్షుడు సంఘపుషోత్తం, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు బాసాని సోమరాజు, సీనియర్ నాయకుడు దుబాసి వెంకటస్వామి, శక్తి కేంద్రం ఇంచార్జ్ నాగెల్లి రంజిత్, బలభద్ర రాజు, కూనూరు వీరస్వామి గౌడ్, ఉపాధ్యక్షుడు వడ్ల మహేందర్, ముసుకె దేవేందర్, దయ్యాల దేవరాజు, ముసకే సంతోష్, బాలాజీ మురళి కృష్ణ, బొచ్చు సంపత్, బొచ్చు వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ అజీజ్ ఖాన్ అన్నారు. గురువారం హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్ ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అజీజ్ ఖాన్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. అనంతరం హనుమమకొండ జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి గుగులోత్ అశోక్ కుమార్ మాట్లాడుతూ రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్ ఎంపికలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి రోజు ఎంపికలో 24మంది బాలురు, 18మంది బాలికలు పాల్గొన్నారని, ఇందులో ప్రతిభ చూపిన వాళ్లని రీజినల్ స్పోర్ట్స్ హాస్టల్ కు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాట్ అబ్జర్వర్ జి.అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.సారంగపాణి, డీఎస్ఏ కోచ్ లు, కార్యాలయ సిబ్బంది, యువజన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సఖి కేంద్రం సేవలపై అవగాహన



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** సుందరయ్య నగర్ లోని శ్రీశక్తి ఎస్-ఎల్ఎఫ్ గ్రూప్ లో సఖి కేంద్రం సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో సఖి లీగల్ కౌన్సిలర్ శోభారాణి మాట్లాడుతూ సమాజంలో మహిళలు, బాలికలు అనేక హింసలకు గురవుతున్నారని అన్నారు. అలాంటివి జరగకుండా ఉండటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సఖి కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇది మహిళ శిశు సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని, అలాగే మహిళ రక్షణ చట్టాలపై, సఖి కేంద్ లో అందిస్తున్న సేవలపైన అవగాహనా కల్పించారు. అలాగే మహిళా హెల్ప్ లైన్ 181 కి కాల్ చేయాలని, వెంటనే సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ అనిత, గ్రూప్ సభ్యులు, సఖి సిబ్బంది, లీగల్ కౌన్సిలర్ శోభారాణి , కేస్ వర్కర్ సుధ, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి:** 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం భూపాలపల్లి లోని ప్రగతిభవన్ లో 18 ఏళ్లు నిండిన యువతను ఓటరుగా నమోదు చేసే దిశగా జిల్లాలో ఉన్నత పాఠశాల,హెడ్ మాస్టర్ లతో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ సమావేశానికి ఆలస్యంగా హాజరైన పలు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ల పై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సదరు హెడ్ మాస్టర్ ల వేతనం ఆపాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ యువత ఎన్నికలో పాల్గొన్ని మంచి నాయకత్వాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యమని, రాష్ట్ర అభివృద్ధి, దేశ భవిష్యత్తు ఎన్నికలలో మనం ఎన్నుకునే నాయకులపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్.డీఓ రమా దేవి, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### 19న భూపాలపల్లిలో 5కే రన్

వరంగల్ వాయిస్, భూపాలపల్లి : ఆగస్టు 19న జిల్లా కేంద్రంలో 5కే రన్ ఓటు ప్రాముఖ్యత పై అవగాహన నిమిత్తం అంబేద్కర్ స్టేడియం నుంచి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం మీదుగా రన్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఆగస్టు 19న ఓటర్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే విధంగా "ఐ వోట్ ఫర్ ష్యూర్" అనే నినాదంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 5కే రన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# విద్యార్థులకు మంచి ఆహారం అందించాలి

## ఏటూరు నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** మహాముత్తారం మండలం పెగడపల్లిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలుర)ను గురువారం ఏటూరు నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను తనిఖీ చేశారు, పాఠశాల యూనిఫాంలు, టెక్స్ట్, నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులు మొదలైన వాటి సరఫరాపై విద్యార్థులతో సంభాషించారు. రైటింగ్ స్కిల్స్‌పై విద్యార్థుల హోమ్ వర్క్ నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు. సిలబస్ బోధన స్థితిగతులు, పీరియడ్‌ల టైమ్ టేబుల్, టీచింగ్ యాక్షన్ ప్లాన్ తదితర అంశాలపై సబ్జెక్ట్ టీచర్లను అడిగి వివరాలను ఆరా తీశారు. ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల పనితీరును పర్యవేక్షించాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. వంటగదిలో ఆహారాన్ని వండడం, మెనూ చార్ట్, మార్గదర్శకాల ప్రకారం మెనూ అందిస్తున్నారా, గ్యాస్ సిలిండర్ల స్టాక్ లభ్యత మొదలైన వాటిపై హెడ్ మాస్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్‌ను పరిశీలించి ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ విభాగం చేపట్టిన మరమ్మతు పనుల స్థితిగతులపై ఆరా తీసి, సంబంధిత ఇంజినీర్‌తో సమన్వయం చేసుకొని మిగిలిన పనులు పూర్తి చేసుకోవాలని హెడ్ మాస్టర్‌ను ఆదేశించారు. ఆహార పదార్థాల స్టోర్ రూమ్‌ను పరిశీలించి జీసీసీ సామాగ్రి సరఫరా, విద్యార్థులకు బూట్లు, చెప్పుల పంపిణీపై మరింత ఆరా తీశారు. కొత్తగా రిక్రూట్ అయిన ఏఎన్ఎం తో మాట్లాడి, మందుల లభ్యత, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై రిజిస్టర్ నిర్వహించడం, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని అన్నారు. ఏదైనా తీవ్రమైన పరిస్థితి ఉంటే మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆదేశించారు.

# అధికారులకు ఆర్యవైశ్య మహాసభ సన్మానం



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** ఆర్యవైశ్య మహాసభ కమలాపూర్ మండల అధ్యక్షుడు భూపతి రాజు ఆధ్వర్యంలో ఉత్తమ అధికారిణిగా ఎన్నికైన మండల ఎంపీడీవో పల్లవిని గురువారం సన్మానించారు. అదేవిధంగా కమలాపూర్ మండల నూతన తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన పి.మాధవిని కమలాపూర్ మండల ఆర్యవైశ్య ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొనిశెట్టి మునేందర్, ప్రధాన కార్యదర్శి సుద్దాల కార్తీక్, వాసవి క్లబ్ అధ్యక్షులు వెనిశెట్టి పున్నమి చందర్, గౌరవ సభ్యులు కంభంపాటి ప్రసాద్, అయిత ఓం ప్రకాష్, భూపతి చంద్రమౌళి, తొడుపునూరి జగదీశ్వర్, నూక వీర భద్రయ్య, దొంతుల నాగేశ్వర్ రావు, నూక కృష్ణమూర్తి, నగునూరి సాగర్, భూపతి ప్రవీణ్, భూపతి నవీన్‌లు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన చార్‌బౌలి పాఠశాల విద్యార్థులు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 21వ డివిజన్ ఎల్బీనగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల చార్‌బౌలికి చెందిన విద్యార్థులు ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో చిన్నారి లోకం చిన్నపిల్లల కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులలో పఠన నైపుణ్యాలను పెంపొందించడానికి, కేవలం చదువులోనే కాకుండా వివిధ సహపాఠ్య కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేలా, స్టేజి ఫియర్ విద్యార్థుల్లో పోగొట్టే విధంగా చేయుటకు పాఠశాల విద్యార్థులు ఆకాశవాణి వరంగల్ కేంద్రం ద్వారా పాటలు, నాటిక, పద్యాలు, జీకే, సూక్తులు లాంటి వివిధ అంశాలలో పాల్గొని తమ ప్రతిభను చూపారు. ఈ కార్యక్రమానికి గైడ్ టీచరుగా, సంధానకర్తగా ఉపాధ్యాయుడు పోగు అశోక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, గైడ్ టీచర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పాపన్న గౌడ్ విగ్రహాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించండి

## గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం హనుమకొండ జిల్లా పరిధిలోని సుబేదారి జంక్షన్, కాళోజీ జంక్షన్, పబ్లిక్ గార్డెన్ జంక్షన్, కాకతీయ యూనివర్సిటీ జంక్షన్లలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహనికి స్థలం కేటాయించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు వినతిపత్రాన్ని అందించారు. కలెక్టర్ దీనికి సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్ గౌడ్, గౌడ సంఘాల జేఏసీ నాయకులు జనగాం శ్రీనివాస్ గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, మార్క రవిగౌడ్, పులి మోహన్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్, ములుగు జిల్లా అధ్యక్షుడు ముస్నిపల్లి మొండయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ దూలం రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం కల్లు మండువకు పాపన్న గౌడ్ చౌరస్తాగా నామకరణం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్ గౌడ్ అధ్వర్యంలో హనుమకొండ జిల్లా గోపాలపురం 56వ డివిజన్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్, గౌడ సంఘాల జేఏసీ నాయకులు జనగాం శ్రీనివాస్ గౌడ్,పులి శ్రీనివాస్ గౌడ్, మార్క రవి గౌడ్ లు హాజరయ్యారు. ముందుగా పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి ఉన్న గోపాలపురం కల్లు మండువ జంక్షన్ ను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్ (చౌరస్తా)గా నామకరణం చేసిన బోర్డును స్థాపించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీసీపీ తాళ్లపెల్లి సుదర్శన్ గౌడ్, గౌడ సంఘాల జేఏసీ నాయకులు పులి మోహన్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ దూలం రాజేందర్ గౌడ్, దూలం పరమేష్ గౌడ్, కోలా కృష్ణ గౌడ్, రావుల వెంకట రమేష్ గౌడ్, జనగాం రమేష్ గౌడ్, దూలం శ్రవణ్ గౌడ్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం

## డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో అవకతవకలు

## కలెక్టర్ కె.శశాంకకు ఫిర్యాదు

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని గురువారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులు సంయుక్తంగా మాట్లాడుతూ తొర్రూర్ పట్టణ కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇచ్చే డబుల్ బెడ్రూంల విషయంలో అవకతవకలు జరిగాయన్నారు. ఒక సామాజిక వర్గానికి చెందిన కొందరు జర్నలిస్టులు తమకు సంబంధించిన వారికి, అక్రిడేషన్ లేని వారికి, తమ దగ్గరి సంబంధీకుల పేర్లు రాసి వీరే వర్కింగ్ జర్నలిస్టులని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును తప్పుదోవ పట్టించే విధంగా నడుచుకుంటున్నారని మండిపడ్డారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సుమారు 12మంది జర్నలిస్టులకు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్డీవో కార్యాలయం పక్కన స్థలాన్ని కేటాయించడం జరిగిందని తెలిపారు. అయినా కూడా ఇప్పుడు అన్నారం రోడ్డులోని డబుల్ బెడ్ రూమ్ లో మళ్లీ మొదటి వరుసలో వారి పేర్లు రాసుకొని ఇప్పుడు కూడా లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. దీనిపై పూర్తి స్థాయిలో ఎంక్వయిరీ చేసి అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.



కలెక్టర్ ను కలిసిన వారిలో వెల్తూరి పూర్ణచందర్, మహమ్మద్ అమీర్, దారవత్ రాజేందర్, పెండోట కిషన్ రావు, ఇతర వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

### భూపాలపల్లిలో కలెక్టర్ కలిసిన జర్నలిస్టులు..

జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్లస్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు కలెక్టర్ ను కలిసి ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు. ఇతర జిల్లాలో ఇచ్చిన ప్రోసెడింగ్ జీవో కాపీని అందజేస్తూ అదే విధంగా తమకు ఇవ్వాలని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ త్వరలోనే జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాల కోసం స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంట్ చేయాలని బీఎస్పీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ ఏకశిలా పార్క్ దగ్గర ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలనీ వారు చేస్తున్న సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ హనుమకొండ జిల్లా ఇంచార్జి బొల్లంపల్లి సారయ్య, జిల్లా మహిళా కన్వీనర్ హనుమకొండ సుజాత, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంజుల, మణి, జిల్లా కోశాధికారి పసుపునాటి నితీష్, వరంగల్ వెస్ట్ ఇంచార్జి ఎండీ మీనాజ్, వరంగల్ వెస్ట్ ప్రెసిడెంట్ బోట్ల నితిన్ కుమార్, పరకాల నియోజకవర్గ ఇంచార్జ్, పసుల వినయ్ పాల్గొన్నారు.






## చంద్రముఖి-2కి కీరవాణి సంగీతం

ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీలో అతి కొద్ది మంది సంగీత దర్శకులలో కీరవాణి మాత్రమే నెంబర్ వన్ స్థానంలో ఉంటారని చెప్పవచ్చు. తెలుగు సంగీత సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును అందుకుని బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి సినిమాలతో దేశ వ్యాప్తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ను కీరవాణి మంచి క్రేజ్ అందుకున్నారు. ఏకంగా ఆస్కార్ వరకు వెళ్లి తెలుగు జాతి గర్వపడేలా చేశారు. ఎలాంటి పాటనైనా సరే తనదైన శైలిలో కంపోజ్ చేసి ఆకట్టుకునే కీరవాణి మళ్లీ చాలా బిజీగా మారిపోయారు. ప్రస్తుతం కీరవాణి చంద్రముఖి 2 సినిమాతో చాలా బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. 2005 లో వచ్చిన చంద్రముఖి సినిమాకు సీక్వెల్ గా తెరపైకి రాబోతున్న ఈ సినిమాలో కూడా మ్యూజిక్ చాలా ప్రత్యేకంగా ఉండబోతుందట. ఇప్పటికే ఒక పాటను విడుదల చేయగా దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈసారి చంద్రముఖిగా కంగనా రనౌత్ కనిపించబోతోంది. అయితే ఈ సినిమాలో మొత్తంగా 10 పాటలు ఉంటాయట. ఈ మధ్యకాలంలో ఏ సినిమాకైనా సరే మూడు లేదా నాలుగు పాటలు మాత్రమే సినిమాలో కనిపిస్తున్నాయి. దర్శకులు కూడా ఎక్కువగా సాంగ్స్ సెట్ చేయడంలో పెద్దగా ఫోకస్ చేయడం లేదు. ఇక కీరవాణి టాలెంట్ కు తగ్గట్టుగా దర్శకుడు పీ వాసు చంద్రముఖి సినిమాలో అద్భుతమైన 10 పాటలను సెట్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. కీరవాణి ఎలాంటి సాంగ్ ఇచ్చిన కూడా అన్ని వర్గాల వారికి కనెక్ట్ అయ్యే విధంగా బాణీలు సమకూరుస్తూ ఉంటారు. ఇక చంద్రముఖి 2 సినిమాలో కూడా త్రిల్లింగ్ అనిపించేలా తన ట్యూన్స్ తో ఆకట్టుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా సినిమాలో బ్యాగ్రౌండ్ మ్యూజిక్ తోనే ఆయన భయపెట్టబోతున్నట్లు కూడా చిత్ర యూనిట్ తెలియ జేస్తోంది. ఇక ఆస్కార్ అందుకున్న తర్వాత కీరవాణి నుంచి రాబోతున్న బి÷-గగెస్ట్ సినిమా ఇదే కావడంతో అందరిలోనూ ఈ సినిమాపై ఆసక్తి కలుగుతోంది. తప్పకుండా సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది అని చిత్ర యూనిట్ ప్రమోషన్స్ డోస్ కూడా పెంచుతుంది. మరి ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## నన్ను నిందించడం మీకు అలవాటేగా రేణు స్ట్రాంగ్ కౌంటర్

పవన్ కల్యాణ్ మాజీ భార్య రేణూ దేశాయ్  మరోసారి సోషల్ మీడియా వేదికగా వైరల్ కామెంట్స్ చేశారు. ఓ నెటిజన్ ఆమె విడాకులపై అభ్యంతరకర పోస్టు చేయగా.. రేణూ అతడికి స్ట్రాంగ్ రిప్లై ఇచ్చారు. ‘నన్ను నిందించడం ద్వారా మీకు ఆనందం ఉందంటే అలాగే చేయండి. మాటలు పడడం నాకు అలవాటై పోయింది. పవన్ కల్యాణ్ వ్యతిరేకుల నుంచి నిందలు పడటం నా జీవిత లక్ష్యం అనుకుంటా..‘ అని రేణూ దేశాయ్ పోస్ట్ చేశారు. టీవల రేణు దేశాయ్ పవన్‌కు మద్దతిస్తూ ఓ వీడియో షేర్ చేసిన సంగతి తెలిసిందే! దీనిపై కొందరు వ్యక్తులు ఆమెను టార్గెట్ చేసి మాట్లాడారని రేణూ అన్నారు. ‘విడాకుల గురించి చెప్పినప్పుడు పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ నన్ను తీవ్రంగా ద్వేషించారు. ఇప్పుడు దేశ పౌరురాలిగా ఆయనకు మద్దతుగా మాట్లాడుతుంటే ఆయన వ్యతిరేకులు నన్ను దుర్భాషలాడుతున్నారు. మొదట విడాకుల గురించి మాట్లాడి.. ఆయన వ్యతిరేకుల నుంచి డబ్బు తీసుకున్నానని ఆరోపించారు. ఇప్పుడేమో.. పవన్ అనుకూల వ్యక్తుల నుంచి నేను డబ్బు తీసుకుని ఆయనకు మద్దతిచ్చానని కామెంట్స్ చేస్తున్నారు. నా మాజీ భర్త విషయంలో అప్పుడూ, ఇప్పుడూ రెండు సందర్భాల్లోనూ నేను నిజమే మాట్లాడాను. తప్పుగా ఒక్కమాట కూడా మాట్లాడలేదు. ప్రేమలో పడినందుకు.. నిజాలుని మాట్లాడుతున్నందుకు నేను ఇలా మాటలు పడాల్సి వస్తోంది. ఇదే నా విధి రాత అయితే.. ఇలానే తిట్టండి. ఇప్పుడు ఈ పోస్ట్ విషయంలో కూడా నన్ను నిందించడం మొదలుపెట్టండి‘ అని అన్నారు.



## ‘రామోజీ’లో పుష్ప-2 హంగామా

ఇటీవల ఒరిస్సాలోని మల్కాన్‌గిరి ప్రాంతంలో కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్‌సిటీలో చిత్రీకరణ జరుపుకుంటోంది. గత షెడ్యూల్‌లో ఫవాద్ ఫాజిల్‌తో పాటు కీలక పాత్రధారులు పోరాట సన్నివేశాలను చిత్రీకరించారు. ఎర్ర చందనం ఎగుమతి చేసే కూలీలను పట్టుకుని పుష్ప జాడ తెలుసుకునేందుకు షెకావత్ పాత్రధారి పహాద్ ఫాజిల్ కూలీ వేషం వేసి ఆ గుంపులు కలిసి పట్టుకుని సమాధానం చెప్పించే ప్రయత్నంలో బాగా వారిని తలకిందులుగా కట్టి లాఠీలతో బాదే సన్నివేశాలను చిత్రీకరించారు. దాంతో మల్కాన్‌గిరిలో చిత్రీకరణ పూర్తయింది. ఇప్పుడు ’పుష్ప-2’ బృందం రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకుంది. అక్కడి మెయిన్ సమీపంలో చిత్రీకరణ జరుగుతోంది. పుష్పరాజ్ కోసం గాలింపు జరుగుతున్నా భయపడకుండా ఎర్రచందనం దుంగలను ఓ ప్రాంతానికి చేర్చే పనిలో ఉన్నాడు పుష్పరాజ్. అడవి నుంచి తీసుకొచ్చిన చందనం దుంగలను ఓ కొండలా పేర్చిన సెట్‌లో యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.  ఇప్పటికి 40 శాతం పూర్తయింది అంటే ఈ ఏడాదిలో విడుదల లేనట్లే అనిపిస్తోంది. మిగిలిన 60 శాతం పూర్తి చేసి, నిర్మాణానంతర కార్యక్రమాలు అయ్యే సరికి సంక్రాంతి సీజన్ కూడా దాటిపోతుంది. దీని బట్టి చూస్తే ఏప్రిల్‌లో బన్ని పుట్టినరోజు సమయానికి ఈ చిత్రం విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## గుంటూరు కారంలో వేగం పెంచిన దర్శకుడు

మహేష్ బాబు, దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో వస్తున్న ’గుంటూరు కారం’ తాజా షూటింగ్ అన్నపూర్ణ స్టూడియోలో మొదలైంది. తాజా సమాచారం ప్రకారం ఇందులో మహేష్ బాబుకి తాతగా వేస్తున్న ప్రకాష్ రాజ్ ఇల్లు, ఆఫీస్ సెట్ లో కొన్ని సన్నివేశాలు తీస్తున్నట్టుగా తెలిసింది. చాలామంది క్యారెక్టర్ నటులు ఇందులో పాల్గొంటున్నట్టు కూడా తెలిసింది. ఈ ఇల్లు సెట్ వెయ్యడానికి కూడా భారీగా ఖర్చు పెట్టిన విషయం తెలిసిందే. ఈ  సన్నివేశాల్లో ప్రకాష్ రాజ్, మురళి శర్మ, వెన్నెల కిషోర్, రావు రమేష్, జయరాం, రమ్య కృష్ణ ఇలా చాలామంది ఉండొచ్చు అని అంటున్నారు. అభిమానులు ఆనందించే విషయం ఏమిటంటే ఎట్టకేలకి ఈ సినిమా షూటింగ్ మొదలైంది. ఈరోజు చాలా కాంబినేషన్ సన్నివేశాలు వుంటాయని, ఈ షూటింగ్ ఈ నెలాఖరు వరకు ఉంటుందని కూడా తెలిసింది. మహేష్ బాబు కూడా ఈ షూటింగ్ లో పాల్గొంటాడు అని కూడా యూనిట్ సభ్యుడు ఒకరు తెలిపారు. ఈ సినిమా రానున్న సంక్రాంతికి విడుదల చేస్తామని నిర్మాతలు ఎప్పుడో ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే మరి ఇప్పుడు మొదలు పెట్టి షూటింగ్ నవంబర్ కి పూర్తి చెయ్యగలరా లేదా అనే విషయం మీదే ఈ విడుదల తేదీ ఆధారపడి ఉంటుంది అని అంటున్నారు.



# అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

## బీజేపీ నేతల డిమాండ్

### ఖిలా వరంగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలంటూ భారతీయ జనతా పార్టీ శ్రేణులు డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన ఖిలావరంగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు కుసుమ సతీష్ బాబు, గంటా రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి ఇప్పటికి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా అతీగతీ లేదని విమర్శించారు. హడ్కో నుంచి పెద్ద మొత్తంలో రుణాలు మంజూరు చేయించినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వాటి నిర్మాణాలను ఇంకా పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఓట్ల కోసం తప్ప కేసీఆర్ కు అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సంక్షేమం ఆయనకు పట్టదని ఆరోపించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ నెరవేరలేదని మండిపడ్డారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిధులు రాక పనులు పూర్తికాక ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నగరం జలమయం అయిందని ధ్వజమెత్తారు. దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ హడావుడిగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తోందని విమర్శించారు. గతంలో ఇచ్చిన హామీలే ఇంకా నెరవేర్చిన ప్రభుత్వం ఇప్పుడు ప్రారంభిస్తున్న పనులు ఎప్పుడు పూర్తి చేస్తారంటూ ప్రశ్నించారు. అనంతరం ఖిలా వరంగల్ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, కాసు శిల్ప, ఐటీ సోషల్ మీడియా కన్వీనర్లు ఆడెపు వెంకటేష్, ఇనుముల అరుణ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, డివిజన్ అధ్యక్షులు ఎల్లబోయిన చంద్రమోహన్, ఎస్సీ మోర్చా నాయకులు మార్టిన్ లూథర్, అంకాల జనార్ధన్, మాచర్ల దీన్ దయాల్, అపురూప రజినిష్ నేత, ఒంటెల ప్రసాద్ తోపాటు డివిజన్ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐక్యతతో ముందుకెళ్దాం..

## ఎన్నికల్లో సత్తా చాటుదాం..

### తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ బాల్నె శరత్ బాబు

### కోరుట్ల యుద్ధభేరి సక్సెస్ చేసిన వారందరికీ కృతజ్ఞతలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** త్వరలో జరుగునున్న సాధారణ ఎన్నికల్లో ఐక్యతతో ముందుకెళ్లి సత్తా చాటుదామని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ బాల్నె శరత్ బాబు పిలుపు నిచ్చారు. సమాజంలో మేమెంతో..మాకంత అన్న నినాదంతో బీసీ కులాలను కలుపుకుని పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తామన్నారు. గురువారం వరంగల్ వాయిస్ తో మాట్లాడుతూ ఈనెల 13న జగిత్యాల జిల్లా కోరుట్లలో జరిగిన పద్మవాలి రాజకీయ యుద్ధభేరి మహా సభకు లక్షలాదిగా తరలివచ్చిన కుల బాంధవులకు పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలీల రాజ్యాధికార ఆశయాన్ని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు చాటి చెప్పామన్నారు. జనాభా దామాషా ప్రకారం పార్లమెంటులో ముగ్గురు, అసెంబ్లీలో 10, విధాన మండలిలో ఐదుగురు పద్మశాలి సామాజిక వర్గం వారు ఉండాలన్నారు. ఆ దిశగా అన్ని పార్టీలు రానున్న ఎన్నికల్లో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు పద్మశాలి అభ్యర్థులను బరిలో నిలిపితే బీసీ వర్గాల సహకారంతో గెలిపించుకుంటామన్నారు. ఇందుకు ఓ ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నామని ప్రకటించారు. రాజ్యాధికార సాధనలో భాగంగా త్వరలో ముఖ్యమైన బీసీ నాయకులందరినీ కలిసి వారి సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు. ఒకరికి ఒకరం అనే రీతిలో బలహీన వర్గాలన్నీ ఐక్యతతో ఎన్నికల బరిలో నిలిచేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామన్నారు.

# న్యాయ విచారణ జరిపించాలి

## నిందితులను కఠినంగా శిక్షించాలి..

## పద్మశాలీ కుల పెద్దల డిమాండ్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బాలికను చిత్రహింసలు పెట్టిన సంఘటనపై న్యాయ విచారణ జరిపించి దుండగులను కఠినంగా శిక్షించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. . పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామంలో చేనేత కుటుంబానికి చెందిన 12 ఏళ్ల బాలికపై దొంగతనం నేరం మోపి అత్యంత కిరాతకంగా చిత్రహింసలు పెట్టిన సంఘటనపై వెంటనే న్యాయ విచారణ జరిపి దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు. అగ్రవర్ణ కుల దురహంకారంతో కొందరు దుండగులు బాలికను బొడ్రాయి వద్ద వేప చెట్టుకు కట్టేసి ముఖంపై కారంపొడి పోసి కొట్టడం , బాలిక తల్లిదండ్రులను ఈడ్చుకెళ్ళి చెప్పులతో కొట్టడం, గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించి నేరాన్ని ఒప్పుకోవాలని బెదిరించడం అత్యంత దుర్మార్గమన్నారు. భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు నిలయమైన పాలకుర్తి ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరగడం నిజాం కాలం నాటి దొరల గడీలలో జరిగిన ఘటనలను గుర్తుచేస్తోందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఇందుకోసమేనా, బంగారు తెలంగాణ అంటే ఇదేనా, తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన ఉన్నదా, ప్రజల మానప్రాణాలకు రక్షణ ఉన్నదా అంటూ ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చెన్నూరులో జరిగిన సంఘటనపై సమగ్రమైన న్యాయ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

**న్యాయ వ్యవస్థ అపహాస్యం..**

వరంగల్ వాయిస్, జనగామ : మైనర్ బాలికపై అమానవీయంగా ప్రవర్తించిన పుష్కారి మధుకర్ రావు, ప్రభాకర్ రావుతో పాటు వారికి సహకరించిన అనుచరులను కఠినంగా శిక్షించాలని జనగామ జిల్లా పద్మాశాలి సంఘం డిమాండ్ చేసింది. బాలిక కళ్లల్లో కారం చల్లి ఆమె కుటుంబాన్ని పంచాయతీ ఆవరణలో చిత్రహింసలకు గురిచేసిన ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. తప్పులు చేస్తే శిక్షించడానికి పోలీసులు, న్యాయవ్యవస్థ ఉందని, అంతేకానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని బాలిక కుటుంబాన్ని నరకయాతన చేయడం సరికాదన్నారు. బాలికను చిత్రహింసలకు గురిచేసి, కుటుంబాన్ని సమాజంలో తలెత్తుకోకుండా చేసిన బాధ్యులపై కఠినంగా వ్యవహరించి, చట్టప్రకారం శిక్ష పడేలా చూడాలని పాలకుర్తి ఎస్సైకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మాశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మచ్చ బాలనరసయ్య, శ్యామల పరమేష్, మంగళపల్లి జనార్ధన్, పాలకుర్తి మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

**హత్యాయత్నం కేసు నమోదు చేయాలి..**

ఇటీవల పేద పద్మశాలి మైనర్ బాలికపై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తూ పూస్కూరి మధుకర్ రావు పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి, జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు చింతకింది కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. పద్మశాలి బిడ్డపై అగ్రకుల అహంకార ధోరణిని ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి దురాఘాతాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# మద్యం దరఖాస్తులకు రేపే చివరి తేదీ

## ఎక్సైజ్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య

### మౌళిక వసతులు కల్పించాలంటూ ఆదేశం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎక్సైజ్ కార్యాలయాన్ని వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్య గురువారం సందర్శించి మద్యం దుకాణాలకోసం జరుగుతున్న దరఖాస్తు ప్రక్రియను పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తు చేసుకునేందుకు రేపే చివరి తేదీ కావడంతో ఆమె తనిఖీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ..మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే వారికి హెల్ప్ డెస్క్ సభ్యులు తగిన సలహాలను అందించాలన్నారు. దరఖాస్తు చేసుకునే విధానంలో వాళ్లకు ఏమైనా సందేహాలు ఉంటే అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. వారికి కావాల్సిన మౌలిక వసతులను కల్పించాలన్నారు. సరిపడా కుర్చీలు, తాగు నీరు, మెడికల్ టీం, ముందుస్తు జాగ్రత్తలలో భాగంగా అంబులెన్సును కూడా పెట్టుకోవాలన్నారు. పోలీస్ ప్రొటెక్షన్ కూడా తీసుకోవాలన్నారు. జిల్లా ఎక్సైజ్ శాఖ పరిధిలోని వర్దన్నపేట, నర్సంపేట, పరకాల స్టేషన్ లకి సంబందించి మూడు కౌంటర్ లను ఏర్పాటు చేయగా.. అందులో రిజిస్టర్ ల నిర్వహణ విధానాన్ని కలెక్టర్ పరిశీలించి.. మద్యం దుకాణాల కేటాయింపునకు సంబందించిన ప్రతి ప్రక్రియ పారదర్శకంగా జరగాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారితో సమస్యలపై కలెక్టర్ వాకబ్ చేశారు. మొత్తం 63 దుకాణాలకుగాను ఇప్పటివరకు 762 దరఖాస్తులు వచ్చాయాని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కలెక్టర్ కి వివరించారు.

**పలు శాఖలతో రివ్యూ..**

ఎస్సీ కార్పొరేషన్, ఫిషరీస్, పశు సంవర్ధక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ, గేదల పంపిణీపై రివ్యూ చేశారు. అదేవిధంగా ఈ నెల 19 న నిర్వహించనున్న 5కె రన్ పై కూడా కలెక్టర్ రివ్యూ చేశారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

## నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి



**వరంగల్ వాయిస్, నిట్ క్యాంపస్ :** గ్రంథాలయంలోని సౌకర్యాలను విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు సద్వినియోగం చేసుకోవాలని న్నారు. ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి సూచించారు. నగరంలోని సెంట్రల్ లైబ్రరీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్ ఆధ్వర్యంలో 'రీసెర్చ్ ఎథిక్స్ అండ్ లైబ్రరీ రిసోర్సెస్' అనే అంశంపై గురువారం ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ ఇలాంటి ముఖ్యమైన అంశంపై గ్రంథాలయ సంస్థ వర్క్ షాప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు సమాజానికి సంబంధించిన సమస్యలను పరిశోధించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కె.ఆనంద్ కిషోర్, డాక్టర్ వీరజనేయులు, లైబ్రేరియన్ అతిథిగా పాల్గొనగా ఈరన్న షెట్టర్, బాలకృష్ణ, ఇతర గ్రంథాలయ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com